RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 188 పేజీలు - 08 వెల - 02/- శనివారం 31 మే 2025

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు



- ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

**అక్షర వేదం/హైదరాబాద్,మే 30:** కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. వివరాలు 2లో

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన




**అక్షర వేదం/శ్రీనగర్,మే 30:** పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినంద నీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై వివరాలు 2లో




# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్



**అక్షర వేదం/గజ్వేల్,మే 30:** కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోప ణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచార ణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పట ివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ వివరాలు 2లో

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే 30:** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండి పడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరాలు 2లో

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం





**అక్షర వేదం/హైదరాబాద్,మే 30:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను వివరాలు 2లో



## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

- పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహ మోడీతో భేటీ

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం



# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

- ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



**అక్షర వేదం/హైదరాబాద్,మే 30:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత వివరాలు 2లో

# టైరు పేలి బస్సు దగ్ధం

**అక్షర వేదం/సూర్యాపేట,మే 30:** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు-ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

## - సుప్రీం ఆదేశాలు జారీ

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే 30:**నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

**అక్షర వేదం/హైదరాబాద్,మే 30:**ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷-లఫైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

## - 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

**అక్షర వేదం/హైదరాబాద్,మే 30:** హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**అక్షర వేదం/హైదరాబాద్,మే 30:**ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశంపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసా గుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినం గా జవాబిస్తామని హెచరించారు.ఇటీవల చేపట్టి న సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వా త తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంత కాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రా లు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించ కుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు-సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ర్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనసులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

## ● పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



**అక్షర వేదం/పాట్నా,మే 30:** ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డ్‌లు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# మెట్ పల్లి విహెచ్‌పి ఆధ్వర్యంలో సన్మానం

**అక్షర వేదం/కోరుట్ల మే 30:** మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజ్యాంగ సవరణ లు, మరియు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ మెంబ ర్ గా ఎన్నికైన డాక్టర్ గంగాసాగర్ ని సన్మానించడం జరిగింది.ఈ కా ర్యక్రమంలో వి హెచ్ పి ప్రఖండ కా ర్యదర్శి మర్రి భాస్కర్ జిల్లా ఉపా ధ్యక్షులు పోహార్ తుకారాం నగర అధ్యక్షుడు అరిగేలా సత్యనారా యణ, ఉపాధ్యక్షులు గోపాల్, న గర కార్యదర్శి వేములవాడ రాజశే ఖర్, ముక్క నరేష్ కుమార్, తోపా రపు నాగయ్య, గుంటుక గంగాధ ర్,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ప్రారంభోత్సవం



**అక్షర వేదం/కోరుట్ల మే 30:** కోరుట్ల పట్టణంలోని జగిత్యాల రో డ్ కృష్ణ మందిర్ సమీపంలో నూత నంగా ఏర్పాటు చేసిన ఐకాన్ టూ ర్స్ అండ్ ట్రావెల్ ను ప్రముఖ వై ద్యులు డాక్టర్ రఘు,జగిత్యాల జి ల్లా జమాతే ఉల్మ అధ్యక్షుడు ము ఫ్తి మజర్ ఖస్మిలు శుక్రవారం ప్రారం భించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహకులకు అభినంద నలు తెలిపారు.ఐకాన్ టూర్స్ అం డ్ ట్రావెల్ దినదినాభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఐకన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజరోద్దిన్,అక్బర్, అయాన్,అస్లాం,ముక్రం బైగ్, తిప్పిరి గంగా ధర్,రియాజ్, అజర్,సుజాయిత్ అలీ,హస్సన్ తదితరులు పాల్గొన్నారు

# మెగా వైద్య శిబిరానికి అనుహ్యా స్పందన



**అక్షర వేదం/కోరుట్ల మే 30:** తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దు ద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సం దర్భంగా మెట్‌పల్లిలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ లో రా ష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ని ర్వహించారు సుమారు 200 మం దికి ఉచితంగా వైద్యులు డాక్టర్ వెం కట సాయి డాక్టర్ బెజ్జారపు శ్రీని వాస్ జనరల్ కంటి వైద్య సేవలు అందించారు వారికి మందులు షుగర్ టెస్టులు కంటి అద్దాలు చు క్కల మందులు టాబ్లెట్లు ఉచితం గా అందజేశారు. కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హాఫీ జ్ ఇల్లందుల రాజు,కంబ సురేష్, పొట్ట ప్రేమ్, హాస్పిటల్ డైరెక్టర్ ఆవు ట్ల లక్ష్మణ్ ,సిబ్బంది ప్రశాంత,వంశీ, సుద్దాల సుజాత,సాగర్ సుమంత్ సోనీ సింధు దీపిక పాల్గొన్నారు

# సరస్వతి పుష్కరాల కృతజ్ఞత కార్యక్రమం

**అక్షర వేదం/భూపాలపల్లి, మే 30 :**రేపు మధ్యాహ్నం 12.30 గంటలకు భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సరస్వతి పుష్కరాల పవిత్రమైన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి దక్షణ కాశి గ కాళేశ్వరానికి తెలంగాణ లో ఆ ప్రాంతాన్ని అభివృద్ధికి భాగంగా మంత్రి శ్రీదుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ తదితరులు పాల్గొననున్నారు. ఇట్టి కార్యక్రమానికి మీడియా మిత్రులను ఆహ్వానిస్తున్నాము.



# యాదవులందరిని ఏకతాటి పైకి తీసుకొస్తాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**అక్షర వేదం/కోరుట్ల మే 30:** జగిత్యాల జిల్లాలో ఉన్న యాదవు లందరిని ఏకతాటి పైకి తీసుకొస్తా మని తద్వార న్యాయంగా యాద వులకు దక్కాల్సిన వాటాను సాధిం చుకుంటామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అ ధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.ఇబ్రహీం పట్నం మండలం వర్షకొండ గ్రామ యాదవ సంఘ స మావేశంలో జిల్లా కార్యవర్గ స భ్యులు తొట్ల చిన్నయ్య యాదవ్ , మ్యాదరవేని రామంజనేయులు యాదవ్ ,ముక్కెర లింబాద్రి యాద వ్,గుండెల నాగేష్ యాదవ్ ఇబ్ర హీంపట్నం మండల నాయకులు ముక్కెర వేణు గోపాల్ యాదవ్ , పంతంగి వెంకటేష్ యాదవ్,గం గుల మనోజ్ యాదవ్,లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సం ఘ బలోపేతం,సమస్యల పరిష్కా రంన్యాయంగా యాదవులకు ద క్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు.అనం తరం వర్షకొండ గ్రామ యాదవ సం ఘ సభ్యులు మొత్తం 24 మంది స భ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిల తో కలిసి సభ్యత్వ రసీదులందిం చిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లే ష్ యాదవ్.ఈ కార్యక్రమంలోవర్షకొండ గ్రామ యాదవ సంఘ పె ద్ద మనుషులు,సంఘ సభ్యు లు అప్పాదేవయ్య,ముద్దం చిన్న గం గా రాం,ముద్ద నరేష్ యాదవ్,అప్పా మల్లే ష్, గణేష్, సాగర్,శంకర్, నడ్పి సాయ న్న, ముద్దం దేవరాజ్,గంగారాం తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ధర్ బాబు జన్మదిన వేడుకలు

- నూతన మహిళ సమాఖ్య ఏర్పాటు
- కేక్ కట్ చేసిన షాకీర్ సిద్ధికి



**అక్షర వేదం/కోరుట్ల మే 30:** ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆధ్వర్యంలో శుక్రవా రం ఘనంగా జరిగాయి.శ్రీధర్ బా బు జన్మదినం సందర్భంగా 25 మ హిళా సంఘాలతో కలిపి శ్రీధర్ బా బు మహిళా సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేసి కార్యాలయాన్ని ప్రా రంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను షాకీర్ సిద్ధికి కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణంలో అ భివృద్ధి జరుగుతుందని పట్టణం లోని 12 వ వార్డులో కోటి 50 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం,కోటి యాభై లక్షలతో మురుగు కాలువల నిర్మా ణం,మరో కోటి 50 లక్షలతో అర్బన్ కాలనీలో అమృత్ టు స్కీం ద్వారా ఇంటింటికి తాగునీటి పైపులైను ఏ ర్పాటు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా గతంలో సోనియా గాంధీ, ఇందిరాగాంధీ పేరుతో సమైక్య సం ఘాలను ఏర్పాటు చేశామని ఆ సంఘాలు ఇప్పుడు అభివృద్ధి ప థంలో నడుస్తున్నాయని శ్రీధర్ బా బు పేరు పై ఏర్పడిన సంఘం కూ డా అభివృద్ధిలో దూసుకు వెళ్తుంద ని ఆశాభావం వ్యక్తం చేశారు. మం త్రి శ్రీధర్ బాబు సహకారంతో వార్డు ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శ్రీధర్ బాబుకు భగ వంతుడు ఆయురారోగ్యాలను ప్ర సాదించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నట్లు ఆయన తెలిపారు. సమాఖ్య అధ్య క్షురాలు కవిత,ఆర్పీ రమ్య, సోని యా గాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య,ఉపాధ్యక్షురాలు దా రంగుల లక్ష్మి, కార్యదర్శి మాగిని స్వప్న,జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయ కురాలు అరిసెల మాధవి, హసీనా, నాగమ్మ, ధరంగుల పోసాని,ఎండి జాకీర్, సాహెూ శ్రీను, సోహెల్, అలీ ముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ నో టొబాకో డే-25 ఆరోగ్య అవగాహన సదస్సు

**హైదరాబాద్, మే 30 (అక్షర వేదం) :** పొగాకు వ్యసనం నుండి యువతను, సమాజాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. 'వరల్డ్ నో టొబాకో డే-2025' సందర్భంగా బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హెూప్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో జాతీయ స్థాయి ఆరోగ్య అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా, డాక్టర్ వినయ్ సరికొండ విశిష్ట అతిథిగా, పలువురు ప్రముఖ వైద్య నిపుణులు, సామాజిక వేత్తలు పాల్గొని పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ సరికొండ, ఇంటలెక్చువల్ ఫోరం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అడ్వైజర్ హేమంత్ బత్తుల, మేధావులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# గోల్ హనుమాన్ వద్ద హరికథ కాలక్షేపం

- లలిత కళా సమితి ఆధ్వర్యంలో కళాజాతర
- అధ్యక్షులు సినీ నటులు గోధుర్ మురళీ






**అక్షర వేదం/కోరుట్ల మే 30:** లలితకళాసమితి మెట్ పల్లి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో నేడు 31శనివారం రో జున సాయంత్రం 07:30 గంటలకు లలితకళాసమితి ఆధ్వర్యంలో గో ల్ హనుమాన్ దేవాలయ కమిటి, సుభాష్ యూత్ మరియు అక్కడి మిత్రబృందం,కళాభిమానుల సహ కారంతో శ్రీరామ్ భట్టర్ హైదరాబా ద్ చే హరికథా కాలక్షేపం (అన్నమ య్య జన్మవృత్తాంతం) కార్యక్రమం నిర్వహించబడును అని సంస్థ అ ధ్యక్షులు గోధుర్ మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధా న కార్యదర్శి కోటగిరి చైతన్య లు శనివారం తెలిపారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, మెట్ పల్లి కళాకారుల వేదిక లలిత కళా సమి తి 50 సంవత్సరాలు పూర్తి చేసుకు న్న సందర్భంగా 2025 ఉగాది నుం డి 2026 ఉగాది వరకు పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో, వివిధ సా హిత్య,సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఇం దులో భాగంగానే ఈ నెల 31 న గో ల్ హనుమాన్ దేవాలయం వద్ద అ న్నమయ్య జన్మదిన వృత్తాంతం పై హారికథ ఉంటుందని అన్నారు. ఇ ట్టి కార్యక్రమంలో భక్తులు, కళాకా రులు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.


# ఘనంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల మే 30:** టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ని వాసంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో కీ లక పాత్ర పోషిస్తున్నదుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావుఅనంతరం కాంగ్రెస్ నాయ కులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచడం జరిగింది అలాగే అ న్న దాన కార్యక్రమం కూడా చేపట్టారు.ఈ కా ర్యక్రమంలో మె ట్ పల్లి వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలం గాణ కాంగ్రెస్ కిసాన్ సేల్ జాయింట్ కోఆ ర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు లు ఖుతు బ్బుదిన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకే ష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్,నియో జవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్, మొగిలిపేట విడిసి మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్,ఎండి జాఫర్, మామి డి రాజశేఖర్ రెడ్డి,ఇప్ప పెల్లి గణేష్,గోపిడి నరేశ్,బైండ్ల శ్రీకాంత్, సల్ల సునీల్, దామ రాజేశ్,మొగిలి రాజేందర్,పిట్టల వెంకటే ష్, కుందేల హరీష్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# పొగాకు యువతను జీవితాంతం బంధించేస్తుంది

- పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఏ.జయచంద్ర



**హైదరాబాద్, మే 30 (అక్షర వేదం) :** పొగాకు క్యాన్సర్‌కే కాదు, ఊపిరితిత్తులు, నోటి ఆరోగ్యానికి ముప్పు అని బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఏ.జయచంద్ర అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ పొగాకు యువతను జీవితాంతం బంధించేస్తుందని అన్నారు. మే 31 ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం 'అన్ మాస్కింగ్ ది అప్పీల్' దీని ద్వారా రుచికరమైన ఉత్పత్తులు, ఆకర్షణీయమైన ప్రకటనలతో పొగాకు పరిశ్రమ యువతను ఎలా లక్ష్యంగా చేస్తుందో బయట పెడుతోందన్నారు. దేశంలో 26 కోట్ల మంది పొగాకు వాడుతున్నారని, సంవత్సరానికి సుమారు 13 లక్షల మంది దీని వలన మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి యువతను పొగాకు నుండి రక్షించాలన్నారు.

## గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు





**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి , మే 30:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ శుక్రవారం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ ఓ, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ లను స్వయంగా పరిశీలించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ అధికారుల విజిట్ రికార్డులు తదితర రికార్డులను పరిశీలించారు.ఎస్పీ మాట్లాడుతూ:నదీ తీర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని,డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించాలనీ,బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్లు 24/7 గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.అలాగే:పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలనీ,సిబ్బందికి సమస్యలు ఉంటే మేనేజ్‌మెంట్‌కి తెలియజేయాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలనీ,సైబర్ నేరాలు, మూడనమ్మకాలు, బాల్య వివాహాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ చెప్పారు.ప్రజల ఫిర్యాదులకు ఆలస్యం లేకుండా స్పందించడమే పోలీస్ శాఖ ధ్యేయమని, ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలన్నదే ఆయన స్పష్టమైన సందేశం.ఈ తనిఖీలో ఎస్సై శ్రీకాంత్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

● మండల అధ్యక్షుడు పక్కల సడవలి



**అక్షర వేదం/మహా ముత్తారం, మే 30 :** మహాముత్తారం మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలోజన హృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి 56 వ జన్మ దినోత్సవ వేడుకలు మహా ముత్తారంమండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు,పడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మహిళా మండల అధ్యక్షురాలు, ధరం సోత్ సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్, ముక్కెర రాజమల్లుగౌడ్, మహ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు, లింగమల్ల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు,రవీందర్, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరి రవి, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్, మధుకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, తాటి పోశయ్య, చిదం బాపు, నూకల రవి, భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, రామగిరి రాజయ్య,పుట్టపాక వీరాస్వామి, మాజీ వార్డ్ మెంబర్ తిరుపతి,, యువజన,కాంగ్రెస్ నాయకులు, రజాకర్ మారపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల అశోక్, మంతెన వెంకటేష్, వావిళ్ళ రవీందర్, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానా ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/చెన్నూరు మే 30:** మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.13 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బస్తీ దవాఖానాను ప్రారంభించుకోవడం జరిగింది.దవాఖానా ఏర్పాటుకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చాలా కృషి ఉందని పేర్కొన్న దవాఖానా సిబ్బంది.బస్తీ దవాఖానాను ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉంది.మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బస్తీ దవాఖానాను ప్రారంభించుకోవడం జరిగింది.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలో వైద్యం, అభివృద్ధి పైన దృష్టి సారించాను.దవాఖానాకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.రాబోయే ఎండా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించిన వివేక్ వెంకటస్వామి.



## అజాత శత్రువు "బెదరకోట"

● ఎస్సై నుండి.. డీసీపీగా.. ● నేడు ఉద్యోగ విరమణ

● 36 ఏళ్ళు పోలీసు శాఖలో.. వివిధ హొదాల్లో..

● మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకున్న బెదరకోట జనార్ధన్



**అక్షర వేదం/హనుమకొండ,మే 30:** హుజురాబాద్ పాత తాలూకాలోని సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన, వరంగల్ పోలీసు కమిషనేరట్‌లో క్రైమ్ డిసిపిగా పనిచేస్తున్న బెదరకోట జనార్ధన్ నేడు ఉద్యోగ విరమణ చేయనున్నారు. సైదాపూర్ మండల కేంద్రంలో రామస్వామి, రాములమ్మ దంపతులకు 1964 లో జన్మించిన జనార్ధన్ పదో తరగతి వరకు సైదాపూర్ లోనే చదువు కున్నారు. ఇంటర్మీడియట్ హుజరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం టిటిసిని ఆదిలాబాద్ లో పూర్తి చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖలో వార్డెన్ గా మూడేళ్ల పాటు పనిచేశారు. 1989లో ఎస్సైగా ఎంపికయ్యారు. అనంతపురంలో పోలీసు శిక్షణ పూర్తి చేసుకున్నారు. భూపాల్ పల్లి, బచ్చన్నపేట, స్టేషన్ ఘన్పూర్, తొర్రూరులలో ఎస్సైగా విధులు నిర్వహించారు. స్పెషల్ పార్టీ ఎస్సైగా సుబేదారి, మహబూబాబాద్, తాడ్వాయిలలో పనిచేశారు. 2003లో సీఐగా ప్రమోషన్ పొంది బయ్యారం, హసన్పర్తి, హనుమకొండ టౌన్ లలో పనిచేశారు. 2013లో డిఎస్పీగా పదోన్నతి పొంది స్పెషల్ బ్రాంచ్ లో, కాజీపేట ఏసీపీగా, టీఎస్ ఎన్పీడీసీఎల్ లో చీఫ్ విజిలెన్స్ అధికారిగా, అనంతరం ప్రమోషన్ పై డీసీపీగా వరంగల్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన ఐపీఎస్ అధికారులైన నలిన్ ప్రభాత్, గౌతమ్ సావంగ్, సౌమ్య మిశ్రా, సుదీప్ లకడాకియా, ఏపీ వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, సజ్జనర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అంబర్ కిషోర్ జ, రవీందర్, సన్ ప్రీత్ సింగ్ తదితర ఐపీఎస్ అధికారుల పర్యవేక్షణలో విధులు నిర్వహించారు. సీనియర్ ఐపీఎస్ అధికారులు కూడా జనార్ధన్ క్రమశిక్షణను, అలాగే చిత్తశుద్ధిని ఇప్పటికీ గుర్తుచేసి ప్రశంసిస్తుంటారు. పోలీసు శాఖలో జనార్ధన్ కు మంచి పేరు ఉంది. ఆయన అవినీతికి దూరంగా ఉన్నారని అందరూ చెబుతుంటారు.ఆయన సామాన్యుల నిరుపేదల సమస్యలపై వెంటనే స్పందించే వారిని వారికి న్యాయం చేసేందుకు కృషి చేశారని అందరూ చెబుతుంటారు. పోలీసు పాలనలో తనదైన మార్క్ చూపించారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించారు. ఎక్కడ పైరవీలకు తావు లేకుండా వ్యవహరించారు. నిరుపేద కుటుంబంలో జన్మించి.. ఉన్నత చదువులు చదివి.. పోలీసు శాఖలో ఎస్సైగా విధుల్లో చేరి.. నేడు డిసిపి గా ఉద్యోగ విరమణ చేస్తున్న జనార్ధన్ ను అందరూ అభినందిస్తున్నారు. ఆయన పోలీసు శాఖలో అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసిస్తున్నారు. **నేడు ఉద్యోగ విరమణ సన్మాన సభ ...** వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైమ్ డిసిపి బెదరకోట జనార్ధన్ ఉద్యోగ విరమణ సన్మాన సమావేశం హనుమకొండలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో శనివారం సాయంత్రం జరగనుంది. ఈ సన్మాన సమావేశానికి వెళ్లేందుకు ఆయన బల్యమిత్రులు, అభిమానులు, పోలీసు అధికారులు సిబ్బంది సన్నద్ధం అవుతున్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్



**అక్షర వేదం/జైపూర్ మే 30:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శెట్ పల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 588 ఇందిరమ్మ ఇండ్ల కు ప్రొసీడింగ్స్ అందజేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు..పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల.గతం లో చాలా మందికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి.కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తా అని చెప్పి బంగారు తెలంగాణ ను దోచుకున్నారు.వంద ఎకరాల్లో ఫాం హౌస్ కట్టుకున్నాడు కానీ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదు.గరీబి హటావో అనే నినాదాన్ని తీసుకువచ్చింది ఇందిరా గాంధీ.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వంఇచ్చిన గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం.ఆరు కోట్ల రూపాయలతో చెన్నూరు నియోజకవర్గం లో స్కూల్స్ మరమ్మతులకు నిధులు మంజూరు అయ్యాయి.రెండు కోట్ల తో కస్తూర్బా స్కూల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.50 వేల మంది స్కూల్ టీచర్లను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మాట ఇచ్చి తప్పింది.ప్రజలు పది యేండ్లు ఇబ్బందులు పడ్డారు.మంచిర్యాల జిల్లా లో పదిహేను రోజుల్లోనే 20 వేలకు పైగా రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.అందరూ మీసేవల్లో రేషన్ కార్డులు లేని వారు అప్లై చేయాలి.అధికారులు పరిశీలించి వెంటవెంటనే రేషన్ కార్డులు ఇస్తున్నారు.



## ఫేక్ కాల్స్ స్కానర్‌తో మున్సిపల్ ఫీజు వసూళ్లతో నమ్మవద్దు

- కమిషనర్ మోహన్

**అక్షర వేదం/కోరుట్ల మే 30:** మెట్ పల్లి పట్టణ ప్రజలకు తెలియజేయునది మున్సిపల్ కమిష నర్ పేరుతో మీరు లైసెన్స్ ఫీజు మ రియు ఇంటి పన్ను బకాయలు క ట్టవలసి ఉన్నదని ఫేక్ కాల్ చేస్తూ స్కానర్ పంపించి డబ్బులు వసూ లు చేస్తున్నారని మా దృష్టికి వచ్చి నది ప్రజలు ఎవ్వరు నమ్మి మోస పోవద్దు మున్సిపల్ సిబ్బంది అలా కాల్ చేసి స్కానర్ ద్వారా డబ్బులు పంపియండి అని ఎవ్వరూ అడగ రు మా సిబ్బంది బకాయిలు ఉన్న చో నేరుగా వచ్చి డబ్బులు తీసుకొ ని రసీదు ఇస్తారు ప్రజలు ఫేక్ కా ల్స్ నమ్మి మోసపోవద్దని తెలిపినా రు.ఈ ఫోన్ నెంబర్8247649631 ద్వారా ఫోన్ వస్తది మీరు ట్రేడ్ లైసె న్స్ డబ్బులు కట్టాలి అని ఫేక్ కాల్ చేసి మీకు నమ్మించి స్కానర్ పంపుతారు స్కానర్ నెంబర్ 8092 677746 మున్సిపల్ కమిషనర్ పేరుతో డబ్బులు కట్టమని డబ్బు లు వసూలు చేస్తున్నారని తెలిసింది మున్సిపల్ నుండి స్కానర్ ద్వారా ఎటువంటి లావాదేవీలు జరగవు ప్రజలు నమ్మి మోసపోవద్దని ఎవరికి డబ్బులు చెల్లించవద్దని ఎలాంటి బకాయిలు ఉన్న మా సి బ్బంది మీ దగ్గరకు వచ్చి డబ్బులు తీసుకొని రసీదు ఇస్తారు ప్రజలు ఫే క్ కాల్ నమ్మి మోసపోవద్దని ము న్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపినారు.

## మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమం



**అక్షర వేదం/మిడ్జిల్ మే 30 :** సివిల్ రైట్స్ రోజు అనేది మానవ హక్కులు సమానత్వం మరియు సామాజిక న్యాయానికి అంకితమైన ఒక ప్రత్యేక రోజు. ఇందులో ముఖ్యమైన వి. మొదటగా మానవ హక్కుల గుర్తింపు, వర్గ విపక్షకు వ్యతిరేకంగా పోరాటానికి గుర్తింపు, న్యాయ సమాజానికి ప్రోత్సాహం, విద్యా కార్యక్రమాలు మరియు అవగాహన, నాయకులకు స్మరణ, ప్రేరణకు పునాది, సమకాలీన సమస్యలపై దృష్టి మొదలైన అంశాలు ఉంటాయి. స్థానిక మిడ్జిల్ మండల తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది మల్లాపూర్ గ్రామంలోని డిప్యూటీ తాసిల్దార్ రవికాంత్ జూనియర్ అసిస్టెంట్ భాష మరియు జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య పాల్గొని గ్రామ ప్రజల చేత సివిల్ రైట్స్ డే పై అవగాహన చేస్తూ వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది

## భూపాలపల్లిలో దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/భూపాలపల్లి, మే 30 :** ఐఎన్‌టీయూసి సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం. రాష్ట్ర దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐ ఎన్ టీ యూ సి కార్యాలయం ఆవరణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్ టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్ బ్రాంచ్ సెక్రటరీ హుస్సేన్, ఐ ఎన్ టీ యు సి సీనియర్ నాయకులు అప్పం రాములు, సమ్మిరెడ్డి , కొలిపాక నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మునీర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ

**అక్షర వేదం/మంచిర్యాల మే 30:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత.





## మైత్రి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుక

**అక్షర వేదం/మంథని:మే30:** మంథని పట్టణంలోని ఆటో స్టాండ్‌లో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ ఎజాజ్ ఆధ్వ ర్యంలో బాణసంచాలు పేలుస్తూ వారి అభిమానాన్ని చాటి చెబుతూ, తమ అభిమాన నాయకుడు రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని,ఎల్లప్పుడూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామనీ అన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లతో కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యవర్గ కమిటీ,సభ్యులు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్స్ పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు



**అక్షర వేదం/నెక్కొండ మే 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వివిధ విత్తన ఎరువుల షాపులను వ్యవసాయ శాఖ జిల్లా విత్తన టాస్కోర్స్ బృందం ఏ డి ఏ కె,దామోదర్ రెడ్డి మరియు పోలీసు శాఖ నర్సంపేట ఏ సి పి రవీందర్ రెడ్డి ,నెక్కొండ సి ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెక్కొండ మండలం కేంద్రం లో విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగింది. విత్తన బిల్ బుక్స్, రైతు వారి విత్తన రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, విత్తన నిల్వల ను పరిశీలించి, రైతులకు అమ్మకాలు చేయు విత్తనాలకు సంబంధించి న అన్ని డాక్యుమెంట్లు ను సమగ్రం గా నిర్వహించాలని,విత్తన డీలర్లు కు తెలిపారు, రైతులు విత్తన బిల్లులు ను పంట పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సిహెచ్, గోపాల్ రెడ్డి మరియు ఏ, నాగరాజు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన ఎంపీ పోరిక బలరాం నాయక్



**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా మే 30:** రైల్వే స్టేషన్ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను అడిగి తెలుసుకొని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించడం జరిగింది. అనంతరం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పలు సమస్యలపై రైల్వే జీఎం తో ఫోన్ లో మాట్లాడారు.వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్,మాలోత్ అరుణ్ నాయక్,విక్రమ్,హాసేన్,ముజ్జు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా"భూక్య మురళీ నాయక్

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా మే 30:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సుందరయ్య నగర్ నందు రాష్ట్ర ఎస్టి సెల్ నాయకులు గుగులోతు వెంకట్ నాయక్ సహోదరుని కుమారుడు చి" గుగులోతు సంతోష్ వివాహం చి.సౌ.వెన్నల తో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాఎంమురళీ నాయక్, డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి,మాజీ వార్డ్ కౌన్సిలర్ పోతరాజు రాజు,మహిళా జనరల్ సెక్రటరీ విజయలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు సంపంగి రాంచంద్రు,దేవుడు, శంకర్ యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత ఎంపీని అవమానం...

- ఖండించిన మాల సంఘం
- దళిత ఎంపీ అనే రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అవమానిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మాల సంఘం నాయకులు డిమాండ్



**అక్షర వేదం/గోదావరిఖని: మే30:** మాల సంఘం రామగుండం కార్పొరేషన్ ఏరియా నాయకులు శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అవమానపరుస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఒక దళిత ఎంపీ అనే కాళేశ్వరం పుష్కరాలలో రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని మాల సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించలేదని మరోసారి పుష్కరాల్లో కూడా ప్రోటోకాల్ పాటించలేదని దళిత ఎంపీ అనే అవమానపరుస్తున్నారని అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల మాల సంఘం తీవ్ర నిరసనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ కుమార్, గడ్డం నారాయణ, కడమండ్ల శ్రీహరి, ఎరుకల లింగయ్య గడ్డం వెంకటేశ్వర్లు, చీమల తిరుపతి, దాసరి కృష్ణమూర్తి, పసుల బాబు, దాసరి రాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

- కార్యకర్తలు, అభిమానులు, ఐఎన్టియుసి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.





**అక్షరవేదం/గోదావరిఖని: మే30:** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు గోదావరిఖనిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం అన్నదానం చేసి మంత్రిపై ఉన్న అభిమానాన్ని చాటారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో కోర్టు ముందు కేక్ కట్ చేసి అనంతరం పేద పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈశ్వర కృప వృద్ధాశ్రమం, అమ్మ పరివార్ తోపాటు స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఐఎన్టియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్జీ-1 ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ %-% తెలంగాణ రాష్ట్ర ఐటీ అభివృద్ధికి శ్రీధర్ బాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమైందన్నారు. సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మీరు, భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ యూనియన్ ప్రతినిధులు, సీనియర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జూరాల కుడి కాలువకు నీటిని విడుదల చేసిన గద్వాల ఎమ్మెల్యే

- కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు



**అక్షర వేదం/గద్వాల, మే 30:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు సాగునీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "18 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు రావడంతో సాగునీటిని వేగంగా విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడింది. గతంలో ఎప్పుడూ ఏరువాక పూర్ణిమ సందర్భంగా నీటిని వదిలేవారు. కానీ ఈ సంవత్సరం వర్షపాతం ఎక్కువగా ఉండటంతో ముందే నీటిని విడుదల చేయడం జరుగుతోంది. ఇది రైతులకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తోంది" అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, రెండు పంటల సాగు కోసం తగిన నీటిని అందించడమే కాకుండా రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి వెంటనే వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని చెప్పారు.నారాయణపూర్ డ్యామ్ పూర్తిస్థాయికి చేరుకోవడంతో అక్కడి నుండి జూరాలకు వరదనీటిని విడుదల చేశారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లను ప్రారంభించి కాలువలు, చెరువులు, రిజర్వాయర్లకు నీరు పంపిణీ జరుగుతోందని తెలిపారు.సూచనగా: రైతులు నీటిని క్రమంగా, సమర్థంగా వినియోగించుకోవాలని, ఒక్క ఎకరం కూడా పండకుండా ఉండకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, శివారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, ఈశ్వర్, పవన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బిఆర్ఎస్ నేత అక్రమ అరెస్ట్

**అక్షర వేదం/కాటారం, మే 30 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి లో బిఆర్ఎస్ శ్రేణులు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు సంపత్ మహారాజ్, ఎస్సీ సెల్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పంతకాని సడవలి మీడియా తో మాట్లాడుతూ గారెపల్లి గ్రామ వాస్తవ్యులు జక్కు శ్రావణ్ బిఆర్ఎస్ కార్యకర్త ను అర్ధరాత్రి ఇంట్లో చొరబడి పోలీసులమని చెప్పి తీసుకొని వెళ్లి ఇంతవరకు అతని ఆచూకీ తెలపడం లేదని, అతని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని,స్థానిక మంత్రి దళితుల పట్ల వివక్ష చూపుతున్నారని, వెంటనే మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని అతని ఆచూకీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక శ్రావణ్ దళితుడు అలాగే చురుకైన బిఆర్ఎస్ కార్యకర్త అయినందుకే అతనిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని వెంటనే కుల రహిత రాజకీయం చేయాలనీ, లేనిపక్షంలో దళిత సమాజం ఏకమై పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు పంతకాని సడవలి, దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్ మహారాజ్, వేల్పుల ప్రభాకర్, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అక్షర వేదం/భూపాల పల్లి, మే 30 :** జిల్లా కేంద్రం లో అంగరంగ వైభవంగా నిర్వహించుటకు, అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుకు సంబంధించి శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డిఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుక



**అక్షర వేదం/మంథని: మే 30:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకల్లో ముఖ్య అతిథిగా ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం మంథని గాంధీ చౌక్ వద్ద కేక్ కటింగ్ చేసి,భారీగా బాణాసంచాలు,డీజే చప్పులతో వేడుకలు నిర్వహించారు.ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, విద్యాసంస్థల స్థాపన,ఆరోగ్య సేవల మెరుగుదల,రైతుల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు మంథనిని అభివృద్ధికి చిరునామాగా మార్చాయని కొనియాడారు.ఒక వైపు మంత్రిగా విరామం ఎరగకుండా గంటల కొద్ది తెలంగాణ అభ్యున్నతికి కంకణబద్ధులై పని చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారికి మంచి నాయకుడిగా గుర్తింపు సాధించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుగుణంగా తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగాఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ బాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన



**అక్షర వేదం/మంచిర్యాల, మే 30:** మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు హాజరుకాకుండా ఆమెకు పెద్ద షాకిచ్చారు. కవిత టీజీబీకే అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి.మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్న సంకేతం వెలువడినట్లైంది.అంతేకాకుండా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పార్టీలో పరిణామాలు, తనకు జరిగిన అవమానాల గురించి చెప్పుకొచ్చారు కవిత. గత పదేళ్లుగా క్షోభను అనుభవిస్తున్నానని తెలిపారు. ఆ తరువాత మీడియా ముందుకు వచ్చిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తావన లేకుండానే ముగించేశారు. మీడియాతో ఆచితూచీ మాట్లాడారు ఎమ్మెల్సీ. కేవలం ఆపరేషన్ కగార్ గురించి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# సింగరేణిలో వనమహోత్సవం...!

- సింగరేణి వ్యాప్తంగా 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు
- "నీటి బిందువు - జలసింధువు" లో ఇప్పటికే పూర్తయిన 48 నూతన చెరువుల నిర్మాణం..
- 25కి పైగా చెరువుల్లో పూడిక తీత
- మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తిచేయాలి
- సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు




**అక్షరవేదం/గోదావరిఖని: మే30:** సింగరేణి వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుంచి వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని శుక్రవారం సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు - జల సింధువు కార్యక్రమం ప్రగతి, అలాగే వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, అటవీ, పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు, స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు-జలసింధువు కార్యక్రమం పై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారం లోగా పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా.. ఇందులో 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం, పూడికతీత చేసినట్లు అవుతుందని, ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు. వర్షాకాలంలో కొత్తగా ఏర్పాటు చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని, నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి మరియు పా కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్, జీఎం సీపీపీ ఎ.మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు ఇంకా వివిధ విభాగాల అధికారులు, ఏరియాల నుంచి జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# కష్టజీవుల కలం యోధుడు మునీర్‌కు విప్లవ జోహార్లు




**అక్షరవేదం/గోదావరిఖని: మే30:** గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు రామగుండం రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ జర్నలిస్ట్ మునీర్ సంతాప సభ ను గోదావరిఖని కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాలలో వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం సంతాప సభలో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ .. కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు సీనియర్ జర్నలిస్టు కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ఎం డి మునీర్ 1959 డిసెంబర్ 14 నాడు జన్మించారని పోరాటాల పురిటిగడ్డ మందమర్రిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నారని విద్యార్థి దశలోనే ఆయన విద్యార్థి సమస్యలపై ఉద్యమించారన్నారు. ఆ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ పోరాట ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఎండి మునీర్ 1979లో సింగరేణి ప్రాంతంలో జరిగిన పోలీస్ కాల్పుల ఘటనలో కార్మికుల వైపు నిలబడ్డారని 1980 లో మందమర్రి లో జరిగిన భూస్వామి హత్య కేసులో జైలుకు వెళ్లిన ఆయన అనేక సవాళ్లను అధిగమించి 1985లో జైలు నుండి విడుదలయ్యారు. అనంతరం ఆయన విలేకరిగా ప్రాతికేయ ప్రస్తానాన్ని ఆరంభించారు. అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఎండి మునీర్ సింగరేణి కార్మికుడిగా క్లర్క్ ఉద్యోగంలో చేరాడు. కోల్ బెల్టు ఏరియాలోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని ప్రాంతాలలోని బొగ్గుగని కార్మికులను బానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు. కార్మికులలో పోరాట చైతన్యాన్ని రగిలించాడన్నారు. సింగరేణిలో ఉద్యోగాన్ని 8 సంవత్సరాల ముందుగానే వదిలేసి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలపై కథనాలు రాసి అశేష ప్రజానీకం మద్దతును చూరగొన్నాడు. కోల్ బెల్టు ప్రాంతాలలో అధికార పార్టీలకు ఉతమిచ్చే పత్రికలు కొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేదల ప్రజాపక్షం వహించి గుర్తింపు పొందాడు.తెలంగాణ ఉద్యమం ముమ్మొత్తున సాగుతున్న సందర్భంలో వేలాదిమంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మె కు నాయకత్వం వహించారు. ముందుండి ఉద్యమాన్ని నడిపించారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కొరకు చివరివరకు నిలిచాడని ఆయన మరణం కష్టజీవులకు ముఖ్యంగా ప్రాతికేయ రంగానికి తీరని లోటు అన్నారు. ఈ సంతాప సభకు రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, డి బుచ్చమ్మ , ఎడ్ల రవికుమార్,బండ పద్మ, రాజనర్సు, ధర్మేందర్, శ్రీనివాస్ దుర్గం పోచయ్య, సమ్మక్క, సారయ్య, నారాయణ, బానయ్య , నవీన్. తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ



## ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే30:** తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య ఆధ్వర్యంలో వడ్డెర ముద్దుబిడ్డ ఉయ్యాల వాడ నరసింహారెడ్డి సర్వ సైన్యాధికారి స్వతంత్ర సమయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కోసం శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వడ్డెర ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న చరిత్ర గురించి భావితరాల తెలియడం కోసం ఇలాంటి మహనీయులను గుర్తించుకొని వాళ్ళ విగ్రహాలు ఆవిష్కరించడం ఎంతో శుభ సూచకం. మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వీరులను గుర్తుంచుకొని వారి ఆశయాల సాధన కోసం ఐక్యంగా ఉండి పోరాడాలని సూచించారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వడ్డెరలు వడ్డే ఓబన్న ఆశయాల సాధన కోసం, వడ్డెర జాతి భావితరాల తలరాతలు మారాలంటే రాష్ట్రంలో ఉన్న వడ్డెరలంతా కలిసికట్టుగా ముందుకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ మాట్లాడుతూ వర్తకం కోసం వచ్చి భారతదేశాన్ని పిండి పిప్పి చేస్తున్న తరుణంలో మేము కష్టపడి పండించిన పంటను ఎందుకు కట్టాలి శిస్తు మీకంటూ 5000 మంది సైన్యంతో బ్రిటిష్ వారిని గడగడ అల్లాడించిన వీరున్ని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో మంచిదని భావితరాల వడ్డెర పిల్లలకు ఇలాంటి మహనీయుడు మన కులంలో పుట్టి తను నివసించే ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఇబ్బంది కలిగితే వీరోచితంగా పోరాటం చేసి అమరుడైన సందర్భంగా వారి ఆశయాలను ఆకాంక్షలు నెరవేర్చడం కోసం కలిసికట్టుగా ముందుండి సహకరించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. వీరుని విరత్వాన్ని పులికి పుచ్చుకొని వడ్డెర బిడ్డలు వడ్డెర ఎస్టీ సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలని వడ్డెర ఆశయాలను హక్కులను సాధించడం కోసం పనిచేయాలని సందర్భంగా కోరారు.వచ్చేనెల 22వ తారీకు యాదాద్రి జిల్లా 16 మండలాల ముఖ్య నాయకుల తో ఇట్టి కార్యక్రమం పైన సమావేశం జరుగుతుంది కావున జిల్లాలో ఉన్న వడ్డెరలు అందరూ రాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు బోదాసు మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్,జిల్లా కార్యదర్శి వరికుప్పల స్వామి,జిల్లా కార్యదర్శి వల్లపు నరసింహ,ఆలేరు మండల అధ్యక్షుడు మార్ల సత్తయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పల్లపు తిరుపతి, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు పల్లపు బాబు, ఆలకుంట్ల శీను,శివరాత్రి స్వామి, శివరాత్రి మల్లేష్, దండ్ల భాను చందర్,దండ్ల వెంకటయ్య,శివరాత్రి పోశ య్య,దండ్ల బాల నరసింహ,శివరాత్రి నరే ష్,పల్లపు శీను, కొడదాల మహేందర్, పల్లప్ కుమార్, శివరాత్రి మహేష్,పల్లప్ నగేష్, బోదాసు దుర్గయ్య, బోదాసు లింగయ్య, బోధస్ సంతోష్, పల్లపు వాసు, పల్లపు దుర్గయ్య,పల్లపు అంజయ్య, కోమ్మరాజుల రాజు, పట్టణ వడ్డెర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా నియమకమైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### - ఏఐసీసీ , పీసీసీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన రఘునాథ రాజు భాస్కరుని



**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాంగ్రెసు పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు భాస్కరునీ శుక్రవారం రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా ( పి ఏ సి) నియామకమైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా బీర్ల ఐలయ్యని నియామకం చేసిన ఏఐసీసీ , పీసీసీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు . సమర్థవంతమైన నాయకుడు నిరంతరం పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో కూడా మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.

# పాఠ్య పుస్తకాల పంపిణీని ప్రారంభించిన మండల విద్యాధికారి



**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆత్మకూరు(ఎం) మండల విద్యాధికారి కె.మహాదేవరెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించటం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు విద్యా శాఖ ఆదేశానుసారం పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, విద్యార్థులకు అందించనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న, ఉపాద్యాయులు కె.శ్రీనివాస్,మండల రిసోర్స్ సెంటర్ కంప్యూటర్ ఆపరేటర్ మురారిశెట్టి వెంకటేశ్వర్లు గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిని చితకబాదిన లింగా నాయక్ పైన చర్యలు తీసుకోవాలి

### - మోటాకోండుర్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం కురుమ

**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో దాహం తీర్చుకునేందుకు బోరుబావి దగ్గరికి వచ్చిన బాలుడిని ఓ కానిస్టేబుల్ చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రానికి చెందిన మజ్జిగ ప్రవీణ్ తమ వ్యవసాయ బావి వద్ద గొర్రెలను మేపుతున్న తన తల్లి వద్దకు భోజనం తీసుకుని వచ్చాడు. మధ్యాహ్నం సమయం కావడంతో పక్కనే ఉన్న బావి వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేసి నీటిని తాగాడు అలాగే గొర్రెలకు కూడా నీటినీ తాగించాడు. ఇదంతా గమనించిన పొలం కౌలుదారుడు కానిస్టేబుల్ లింగా నాయక్ గొర్రెలు బీడు భూముల్లోకి వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసి బాలుడిని చితకబాదాడు అడ్డుగా వచ్చిన బాలుడు తల్లిని కూడా దాడి చేశాడని బాలుడు తల్లి విజయ ఫిర్యాదు చేశారు. దీనిపై తగిన చర్య తీసుకోవాలని మోటకొండూరు మండలం కురుమ సంఘం అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం అన్నారు.



# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

# కంటితుడుపు మద్దతు ధరలు

**• ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం • స్వామినాధన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి**

**న్యూఢిల్లీ,మే30:** వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేషమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు– ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు– వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప – రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే– మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు–బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 – 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే– దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు



# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం

**• ఆ ప్రాంత ఇప్పుడు దేశంలో మమేకం అయ్యింది**

**• అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది**

**• కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్**

**న్యూఢిల్లీ,మే30:**జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు– ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా–టైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేథావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు– చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడ మే కాకుండా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ సైతం ఆర్టికల్ 370 రద్దును స్వాగతించడం పట్ల ఆ పార్టీ అధిష్టానం ఆయనపై ఎలా వ్యవహరిస్తుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# శనీశ్వర అనుగ్రహం పొందాలి ! (ఆధ్యాత్మిక చింతన )


**కాకినాడ,మే30:** శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమా గ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం–అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామ ధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే



ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వ రుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందు కంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా వద్దను కోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పా లతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమం తారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

**• జ్యూరీ చైర్మన్ మురళీమోహన్**



తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.

# గత చిత్రలకూ గద్దర్ అవార్డులు

**• 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక**

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ చైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.




2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటిరెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫోటోమూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలోడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి. ఆరు ప్రత్యేక అవార్డులివే..ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణపైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నంబీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

# తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని: కమలహాసన్




స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి.అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.



# బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

**- అదృష్టంగా భావిస్తున్నానన్న బాలయ్య**

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.

# మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

**• కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు**

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ః శ–రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.




# ముగ్గురు హీరోల భైరవం

**• తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు**




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు- శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్పై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు-కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు-కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు.

# తుడురుమ్..క్రైమ్ థ్రిల్లర్ మూవీ

**• మోహన్‌లాల్ నటనకు పరాకాష్ట**

ప్రేక్షకులకు ఆద్యంతం థ్రిల్ పంచే చిత్రాల్లో క్రైమ్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటివాటిలో తాజాసెన్సేషన్ 'తుడరుమ్'. కేవలం రూ.28 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ఇప్పటివరకూ దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలుచేసింది. తాజాగా జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. షణ్ముగం అలియాస్ బెంజ్ (మోహన్‌లాల్) ట్యాక్సీ డ్రైవర్. భార్య లలిత (శోభ), ఇద్దరు పిల్లలతో ఆనందంగా జీవిస్తుంటాడు. గంజాయి కేసులో షణ్ముగం కారును పోలీసులు సీజ్ చేస్తారు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కారు ఇచ్చేందుకు ఎస్ఐ బెన్నీ (బిను పప్పు) అస్సలు ఒప్పుకోడు. అయితే, సీఐ జార్జ్ (ప్రకాశ్ ) మాత్రం బెంజ్ అడగ్గానే కారు తాళాలు ఇచ్చేస్తాడు. అయితే, తమని అడవిలో జరిగే ఓ జాతరకు తీసుకెళ్లమని అడుగుతాడు. అక్కడికి వెళ్లాక బెంజ్‌కు ఓ ఊహించని పరిస్థితి ఎదురవుతుంది. ఎలాగో దానినుంచి బయటపడి ఇంటికి తిరిగొచ్చేసరికి



కొడుకు కనిపించకుండా పోతాడు. దీంతో షణ్ముగం పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. కనపడకుండా పోయిన తన కుమారుడిని వెతికే క్రమంలో విస్తుపోయే విషయాలు బయటకొస్తాయి. అటు- పోలీసులను, ఇటు- బెంజ్‌ను విస్మయానికి గురిచేసిన విషయాలేంటి? అసలు బెంజ్ కుమారుడు ఏమయ్యాడు? అన్నది తెరపై చూడాల్సిందే! మలయాళ చిత్ర పరిశ్రమ ప్రయోగాలకు పెట్టింది పేరు. అగ్ర కథానాయకుడు నటిస్తే ఒకలా.. కొత్త హీరో నటిస్తే మరోలా లెక్కలు వేసుకుని తీసే సినిమాలు తక్కువ. ఇందుకు 65ఏళ్ల మోహన్‌లాల్ మినహాయింపు ఏమీ కాదు. ఒకసారి ఎలివేషన్స్‌తో కూడిన'ఎల్2: ఎంపురాన్'లో మాస్ హీరోగా కనిపిస్తే, ఆ వెంటనే 'తుడరుమ్'లాంటి ఇద్దరు పిల్లలున్న కథలోనూ ఒదిగిపోయి ప్రేక్షకులకు థ్రిల్ పంచుతారు. దర్శకుడు తరుణ్ మూర్తి ఎంచుకున్న ఈ కథ రొటీన్ క్రై–మ్ థ్రిల్లరే అయినా, చివరివరకూ ప్రేక్షకుడికి ఉత్కంఠ పంచడంలో విజయం సాధించారు. అదే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకునేలా చేసింది. ఆరంభ సన్నివేశాల్లోనే ట్యాక్సీ డ్రైవర్‌గా బెంజ్ జీవితం, అతడి కుటుంబం, స్నేహితులు ఇలా ప్రతి పాత్రను పరిచయం చేసుకుంటూ వెళ్లారు. అయితే, అదేంటి? వాళ్ల బెంజ్‌ను ఎందుకు పావుగా వాడుకుంటున్నారన్న విషయాలను మాత్రం చాలా తెలివిగా, ఆద్యంతం అలరించేలా ఆ సన్నివేశాలను తీర్చిదిద్దాడు దర్శకుడు. తన కుమారుడు కనిపించ కుండా పోవడానికి పోలీసులే కారణమని తెలుసుకున్న తర్వాత కథ మొత్తం ఒకవైపు థ్రిల్ పంచుతూనే మరోవైపు యాక్షన్ మోడ్‌లోకి మారిపోతుంది. ద్వితీయార్థంలో కథకు సంబంధించి ఒక్కొక్కటిగా చిక్కుముడిని విప్పుకొంటూ తెరపై ఆవిష్కరించిన విధానం మెప్పిస్తుంది. కనిపించకుండా పోయిన కొడుకు కోసం ఓ తండ్రి పడే ఆవేదనను, పోలీసులపై తన ఆవేశాన్ని చాలా సన్నివేశాల్లో కంటితోనే పలికించారు.